క్లుప్తంగా

ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా రామారావు


చెంచురామారావు

జే.పంగులూరు: ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా రామారావు ఎన్నిక అయ్యారు. బాపట్లలో ఆదివారం జరిగిన జిల్లా ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎంపిక నిర్వహించారు. నూతన కార్యవర్గ ఎంపికలో పంగులూరు మండలానికి చెందిన చెంచురామారావు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికైనట్లు సోమవారం ఒక ప్రకటలో తెలిపారు. ఈ సందర్భంగా చెంచురామారావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషిచేస్తామని అన్నారు.

వినియోగదారుల శ్రేయస్సే ఎల్ఐసీ లక్ష్యం


ఎండీఆర్టీ సాధించిన ఏజెంట్‌ను సన్మానిస్తున్న ఎల్ఐసీ అధికారులు

ఇంకొల్లు (చినగంజాం): ఎల్ఐసీ ఎల్లప్పుడూ వినియోగదారుల శ్రేయస్సును కోరుకుంటుందని ఇంకొల్లు ఎల్ఐసీ శాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ జీ రమేష్‌బాబు అన్నారు. సోమవారం నూతన సంవత్సరం పురస్కరించుకొని వేడుకలను ఇంకొల్లు బ్రాంచ్ నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా నూతవ సంవత్సర కేక్‌ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. కార్యక్రమంలో మూడో సారి ఎండీఆర్టీ సాధించిన అరవపల్లి పార్థసారధిని సన్మానించారు. కార్యక్రమంలో ఏఓ వసంత లక్ష్మి, డెవలప్‌మెంట్ ఆఫీసర్‌లు ఏవీ రమణప్రసాద్, జీ చెంచయ్య,లావణ్య, ఏజంట్లు పాల్గొన్నారు.

నేడ మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పంపిణీ

చీరాల టౌన్: మత్స్యకారులకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన భాగంగా మంగళవారం కిసాన్ క్రెడిట్ కార్డులు పంపిణీని కేంద్ర మత్స్యకారశాఖ మంత్రి పురుషోత్తం రూపాల చేతుల మీదుగా చేస్తున్నామని జిల్లా మత్స్య శాఖాధికారి సురేష్ సోమవారం తెలిపారు. బాపట్ల జిల్లా పరిధిలోని చీరాల మండలం వాడరేవు, నిజాంపట్నం తీర ప్రాంత గ్రామాల్లోని మత్స్యకారులకు కిసాన్ కార్డుల పంపిణీతో పాటుగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై మత్స్యకారులతో ముఖాముఖి నిర్వహిస్తున్నామని, తీర ప్రాంత మత్స్యకారులు అందరు హాజరుకావాలని మత్స్యశాఖ అధికారి సూచించారు.

వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ


చీరలు, దుప్పట్లు అందిస్తున్న ఏసురత్నం

చీరాల టౌన్: నూతన సంవత్సరాన్ని పుస్కరించుకుని మండలంలోని తోటవారిపాలెం గ్రామంలో ఉన్న పేద మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటుకున్నాడు ప్రజావేదిక వ్యవస్థాపకుడు గుమ్మడి ఏసురత్నం. సోమవారం తోటవారిపాలెం దండేకాలనీలో నివాసం ఉంటున్న 139 మంది పేదలకు నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి చీరలు, దుప్పట్లు అందించారు. కార్యక్రమంలో శ్రీజ, రితీష, పెద్దలు ఉన్నారు. ఈపురుపాలెం స్ట్రయిట్ కట్ కాలువ మీద ఉన్న ప్రజలకు వైఎస్సార్ సీపీ నాయకుడు తేళ్ల రాంబాబు స్వీట్లు పంపిణీ చేశాడు.

జూదరుల అరెస్టు

వేటపాలెం: మండల పరిధిలోని కఠారివారిపాలెం గ్రామం శివారు నిర్వహిస్తున్న కోడి పందాల శిబిరంపై దాడి చేసి కోడి పందేలు ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై జీ సురేష్ సోమవారం తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ తమ వచ్చిన సమాచారం మేరకు కోడి పందేం శిబిరంపై దాడి చేశారని తెలిపారు. అందులో ముగ్గురిని అదుపులోకి తీసుకోగా, మరికొంత మంది పారిపోయారని తెలిపారు. వీరి వద్ద నుంచి మూడు పందెం కోళ్లు, రూ. 15 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా కోడి పందేలు, జూదం ఆడినా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరణ

బల్లికురవ: మండలంలోని వెలమవారిపాలెం పంచాయతీలోని కొత్త జమ్ములమడక కాలనీలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరణ మంగళవారం సాయంత్రం చేపడుతున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ నూనె ప్రభుదాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జెండా విష్కరణకు అద్దంకి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. మండలంలోని ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు జెండా ఆవిష్కరణలో పాల్గొని జయప్రదం చేయాలని సర్పంచ్ కోరారు.

ఆరంభం అదిరెను.. ఉత్సాహం ఎగసెను


బత్తుల బ్రహ్మానందరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మార్టూరు నాయకులు


ఎమ్మెల్సీ సునీతకు శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ నాయకులు


హనిమిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్, సిబ్బంది, మెప్మా సిబ్బంది


ఆమంచిని కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఇంకొల్లు నాయకులు

- వైభవంగా నూతన సంవత్సర వేడుకలు
- ప్రజాప్రతినిధులకు వెల్లువెత్తిన శుభాకాంక్షలు
- పలుచోట్ల సేవా కార్యక్రమాలు

అద్దంకి/మేదరమెట్ల/బల్లికురవ/జే.పంగులూరు/అద్దంకి రూరల్: కొత్త సంవత్సరం ప్రారంభ వేడుకలు అంబరాన్నంటాయి. చిన్నపెద్ద అన్న తేడా లేకుండా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచే స్మార్ట్ ఫోన్లలో సందేశాలు పంపుతూ అందరూ బిజీ అయిపోయారు. స్నేహితులకు, బంధు మిత్రులకు, కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం కేక్‌లు కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. అంతేకాకుండా కొత్త ఏడాదిలో అంతా బాగుండాలని కోరుకుంటూ ప్రజలు ఆలయాలు, చర్చిలకు వెళ్లి పూజలు, ప్రార్థనలు చేశారు.

➤ అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు వైభవంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఉదయం నుంచి అద్దంకి ఆర్అండ్‌బీ బంగ్లాలో అధికారులకు, కార్యకర్తలకు, అభిమానులు కలిసి పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించి ఇన్‌చార్జి హనిమిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శింగరకొండకు అభిమానులు, కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లారు. శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నిర్మాణంలో ఉన్న రాతి మండప పనుల గురించి దేవస్థాన ఏసీ టి. సుభద్రతో సమీక్షించారు. అనంతరం కొండపైన వేంచేసి ఉన్న క్షేత్రపాలకుడు లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానంలో ఈవో కోటిరెడ్డి స్వాగతం పలికారు. అక్కడ నుంచి నూతన పార్టీ కార్యాలయానికి చేరుకుని కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగనన్నను మరలా ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

➤ బల్లికురవ ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్యలకు సోమవారం కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సెక్రటరీలు, శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. ఈవోఆర్డీ సుమతి, కార్యాలయ ఏఓ రాంబాబు, సెక్రటరీలు సీహెచ్ వరప్రసాదరెడ్డి, కేవీ అనిల్ కుమార్, మోహన్‌రంగారావు, శంకరరావు, ప్రసాదరావు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, గృహనిర్మాణ శాఖ ఏఈలు, జీ. హనుమంతరావు, ఖాశిం, దుర్గా రమేష్‌లు శుభాకాంక్షలు తెలియజేశారు. తహశీల్దార్ కె. రవిబాబుకు కార్యాలయంలో డీటీ రవికుమార్, వీఆర్‌వోలు, ఎంఈవోలు వస్తం నాయక్, రమేష్‌బాబులకు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

➤ హనిమిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు, పార్టీ కార్యాలయ ప్రారంభానికి సోమవారం గ్రామాల వారీగా తరలి వెళ్లారు. పార్టీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లి అంజనీ ప్రసాదరెడ్డి, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, వల్లాపల్లి సొసైటీ అధ్యక్షుడు మంచాల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు ఇప్పల అయ్యప్పరెడ్డి, మాజీ ఎంపీపీ గుర్రం విజయలక్ష్మి రంగారావు, కెరాజుపాలెం సొసైటీ అధ్యక్షుడు ఒంగోలు సుబ్బారావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు, వైఎస్సార్ అభిమానులు, స్థానిక నేతలు కట్టాసుధాకర్, మాదాల శివన్నారాయణ, మద్దినేని అశోక్, ఈర్తినేని పెద్దన్న, గన్నమనేని సీతారెడ్డి, కొసనం సుబ్బారావు తదితరులు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

➤ జే.పంగులూరు మండలంలోని స్థానిక మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలలోని క్రీడా ప్రాంగణంలో, ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడెమీ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. వేడుకల్లో క్రీడాకారులు పోల్ చుట్టూ పూలతో అలంకరించి, ఖోఖో క్రీడా ప్రాంగణం జ్యోతులు వెలిగించి నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. రాష్ట్ర ఖోఖో సంఘ అసోసియేషన్ కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి జ్యోతిని వెలిగించి సంబరాలు చేసుకున్నారు.

ఆహ్లాదంగా నూతన సంవత్సర వేడుకలు..

చీరాల/చీరాల రూరల్/చీరాల టౌన్/వేటపాలెం/చీరాల అర్బన్: నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలన చీరాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరంలో అన్ని శుభాలు కలగాలని కోరుకుంటూ మొదటి రోజు ప్రజలు దేవాలయాలకు వెళ్లి ఇష్టదైవాలను పూజించారు. దీంతో ఉదయం నుంచి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అలానే ఆదివారం అర్ధరాత్రి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అర్ధరాత్రి 12 గంటలు దాటగానే నూతన సంవత్సరానికి స్వాగతం పలికి ఒకరికొకరు శుభాకాంక్షలను తెలుపుకున్నారు. నూతన సంవత్సరం మొదటిరోజున వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీతకు జెడ్పీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పుష్పగుచ్ఛాలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కేక్‌ను కట్ చేసి నాయకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలానే నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావుకు మున్సిపల్ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ మెంబర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనకు పూలమాలలు, పుష్పగుచ్ఛాలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, పార్టీ పట్టణ–1 అధ్యక్షుడు కోండ్రు బాబ్జి, కౌన్సిలర్లు బత్తుల అనిల్, గొట్టిపాటి ఎబినేజర్, కంపా అరుణ్, కో–ఆప్షన్ సభ్యులు షేక్ కబీర్, పార్టీ నాయకులు కోడూరి ప్రసాదరెడ్డి, షేక్ సుభాని, అప్పల శ్రీనివాసరెడ్డి, చిలుకోటి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నూతన ఆశలకు ఆహ్వానం..

యద్దనపూడి/చినగంజాం/మార్టూరు/కారంచేడు: నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను సోమవారం మండలంలోని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నా,పెద్దా తారతమ్యం లేకుండా కులమతాలకు అతీతంగా నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే ఆలయాలకు, చర్చిలకు, మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

➤ న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా మండల వైఎస్సార్ సీపీ నాయకులు పందిళ్లపల్లి గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే, పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆమంచి నివాసానికి వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కారంచేడు మండలం ఎర్రంవారిపాలెం గ్రామంలో మార్కెటింగ్ అండ్ కోఆపరేటివ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి స్వగృహంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో భాగంగా మార్టూరు మండల నాయకులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


డీఎస్పీ ప్రసాదరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఇంకొల్లు సర్కిల్ పోలీసులు


బల్లికురవ: ఎంపీపీ, ఎంపీడీవోలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న సిబ్బంది

➤ కారంచేడులో జెడ్పీటీసీ సభ్యురాలు యార్లగడ్డ రజనీశ్రీనివాసరావు అధ్యక్షతన ఉపాధ్యాయ సంఘాలు యూటీఎఫ్, ఏపీటీఎఫ్ సంఘాలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. మండల యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ శ్రీనివాసులు, జీ రమేష్‌రెడ్డి, పావులూరి శ్రీనివాసరావు, పాదిలి మురళీకృష్ణ, సీహెచ్ రాజేష్, కే వెంకటేశ్వర్లు, షేక్ హుస్సేన్ సాహెబ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఎస్ వెంకటరత్నం, డీటీ సుశీల, ఆర్ఐ, వీఆర్ఓలు, రేషన్ డీలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

➤ ఇంకొల్లు గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు సోమవారం నూతన సంవత్సర వేడుకలను భవన నిర్మాణ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల యూనియన్ ప్రెసిడెంట్ ఖాదర్ వలీ, వైస్ ప్రెసిడెంట్ షేక్ బాజీ, సెక్రటరీ షేక్ మస్తాన్ వలి, కోశాధికారి షేక్ మాబు పాల్గొన్నారు.

➤ నూతన సంవత్సర సందర్భంగా నియోజకవర్గంలోని పలువురు నాయకులు ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్‌ను వేటపాలెం మండలంలోని పందిళ్లపల్లిలో ఆయన స్వగృహంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇంకొల్లు మండల పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకరరావుతో పాటు మండల నాయకులు ప్రధాన కార్యదర్శి షేక్ బాబుల్లా, వైస్ ఎంపీపీ కరి చలమయ్య, షేక్ ఉమ్రాన్, ధనుంజయ, షేక్ షంషుద్దీన్, అమ్మిశెట్టి శ్రీను, షేక్ షమీమ్,సయ్యద్ సుభాని, మిగిలిన మండలాల కన్వీనర్‌లు, నాయకులు ఉన్నారు.

➤ చినగంజాం ఎంపీపీ, జెడ్పీటీసీ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు తదితర ప్రజా ప్రతినిధులకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీడీఓ కే స్వరూపరాణి, ఈఓపీఆర్డీ ఎన్ వేణుగోపాలకృష్ణమూర్తి, వైద్యాధికారి ఎస్ విజయభాస్కర్ తదితరులు జెడ్పీటీసీ ఆసోది భాగ్యలక్ష్మి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీ ఆమంచి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి.

➤ ఇంకొల్లులో కొత్త సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకొని మండల స్థాయి అధికారులు ఎంపీపీ బండారు అనూష, జెడ్పీటీసీ భవనం శ్రీలక్ష్మి తదితరులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు,

➤ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని చీరాల డీఎస్పీ ప్రసాదరావును ఇంకొల్లు సర్కిల్‌లోని పోలీసు అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో ఇంకొల్లు సీఐ శ్రీనివాసరావు, యద్దనపూడి ఎస్ఐ నాగశ్రీను, కారంచేడు ఎస్ఐ శ్రీను, చినగంజాం ఎస్ఐ కే సురేష్ పాల్గొన్నారు.


శింగరకొండలో ధ్వజస్తంభం వద్ద పూజలు చేసున్న హనిమిరెడ్డి


ఎంపీటీసీ సుబ్బారావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు


యద్దనపూడి చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న రిచర్డ్స్ పచ్చ


ఇంకొల్లులో కేక్ కట్ చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు


చీరాల మున్సిపల్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


చినగంజాం జెడ్పీటీసీ భాగ్యలక్ష్మి, బ్రహ్మానందరెడ్డిని కలిసిన అధికారులు


గంగపాలెం నుంచి బయలుదేరిన వైఎస్సార్ సీపీ అభిమానులు


గుంటుపల్లి నుంచి బయలుదేరిన నాయకులు కార్యకర్తలు


కారంచేడు చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


జే.పంగులూరు: ప్రత్యేకంగా అలంకరించిన ఖోఖో క్రీడా ప్రాంగణం

నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ


వేటపాలెంలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఏపీటీఎఫ్ కార్యవర్గం సభ్యులు


చీరాలలో ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి


పార్టీ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి

చీరాల అర్బన్: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను సోమవారం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, మండల విద్యాశాఖాధికారులు పి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, సుధారాణిలు మున్సిపల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల పోరాడుతూ ఉపాధ్యాయులకు వెన్నుదన్నుగా ఉపాధ్యాయ సంఘాలు ఉంటున్నాయని వారు అన్నారు. కార్యక్రమంలో చీరాల బాధ్యులు ప్రభాకరరావు, రమణారావు, రాజ్‌కుమార్, సుబ్బారెడ్డి, ఏసురత్నం, టి.వెంకటేశ్వర్లు, పి.భానుచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి రూరల్/ మేదరమెట్ల: : స్కూల్ అసిస్టెంట్ అసోషియేషన్ ఏపీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈవో–2 బీ సుధాకరరావు మానవవనరుల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో నూతన సంవత్సరం అందరికి శుభప్రదం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ బాపట్ల జిల్లా గౌరవాధ్యక్షుడు కె. మాధవరావు, కార్యదర్శి ఆర్ ఏడుకొండలు, అద్దంకి మండల అధ్యక్షుడు కోవిశ్రీనివాసరావు, కామేశ్వరరావు, సీతారామాంజ నేయులు పాల్గొన్నారు. అద్దంకి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ పార్టీ క్యాలెండర్‌ను నియోజకవర్గ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి ఆవిష్కరించారు. మేదరమెట్ల మండలంలోని కృష్ణంరాజువారిపాలెం గ్రామంలో కొలువైయున్న సుబ్రహ్మణ్యేశ్వర సామి దేస్థానంలో కమిటీ సభ్యులు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు.

వేటపాలెం: స్థానిక విద్యా వనరుల కేంద్రం వద్ద మండలం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు క్యాలెండర్‌ని ఆవిష్కరించారు.


వేటపాలెం కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నూతన సంవత్సరం క్యాలండర్ ఆవిష్కరణ


కారంచేడు ఎమ్మార్సీలో యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలు ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ


అద్దంకిలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈవో

శింగరకొండ దర్శిని

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, దక్షిణాయనం, మర్గశిరమాసం, పుబ్బ నక్షత్రం, షష్టి తిథి సందర్భంగా మంగవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర సోమవారం తెలిపారు. క్షేత్రప్రాధాన్యం ఉన్న మంగళవారం ఆంజనేయ స్వామికి ఇష్టమైన ఆకు పూజ చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని చెప్పారు. ఉదయం బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు శ్రీ సువర్చలా సహిత దక్షిణాభిముఖ ప్రసన్నాంజనేయ స్వామి ఉత్సవ మూర్తులకు పల్లకీ సేవ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.


ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్టు

వైఎస్సార్ సీపీ నాయకుల ఫ్లెక్సీల ధ్వంసం

మార్టూరు: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ధ్వంసం చేశారు. మార్టూరు జాతీయ రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం స్థానికంగా సోమవారం కలకలం రేపింది. మార్టూరు ప్రధాన కూడలి అయిన స్టేట్ బ్యాంకు సెంటరులో ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలను అగంతకులు ధ్వంసం చేయడం పట్ల పార్టీ నాయకులు కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వలపర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో ఒక ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఫ్లెక్సీల ధ్వంసానికి కారణమైన వ్యక్తులను అదుపులోకి తీసుకుని తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు. నిందితుల ఆచూకీ కోసం ఎస్సై శ్రీనివాసరావు సిబ్బందితో కలిసి సీసీ కెమెరాల ద్వారా ప్రయత్నిస్తున్నారు.


ధ్వంసం చేసిన ఫ్లెక్సీ

పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలి

పర్చూరు (చినగంజాం): నియోజక వర్గ పరిధిలోని యద్దనపూడి మండలం నుంచి సోమవారం పలువురు కార్యకర్తలు ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ సమక్షంలో వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. యద్దనపూడి మండలం అనంతవరం గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ వాసులు కాగా వీరు గతంలో టీడీపీ కార్యకర్తలు. ప్రస్తుతం మండల కన్వీనర్ షేక్ శ్రీను ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈసందర్భంగా ఆమంచి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. చేరిన వారిలో దేవరపల్లి దానయ్య, మహేష్, యాలంరాజు, మద్దిరాల ప్రసాదరావు తదితరులు ఉన్నారు.


ఆమంచితో పార్టీలో చేరిన నాయకులు